జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజా జ్యోతి

ప్రతి అక్షరం - ప్రజల కోసం

కామారెడ్డి

శుక్రవారం 10 జనవరి 2024 www.prajajyothinews.com పేజీలు :04

## స్థానిక ఎన్నికల వ్యూహాలు..



కామారెడ్డి బ్యూరో, జనవరి 9 (ప్రజాజ్యోతి) త్వరలో స్థానిక సంస్థల ఎన్నికలుంటా యన్న ముఖ్యమంత్రి రేవ ంత్ రెడ్డి వ్యాఖ్యల నేపథ్యంలో జుక్కల్ ఎమ్మెల్యే తోట లక్ష్మీ కాంతారావు రాష్ట్ర ప్రభుత్వ వ్యవసాయ సలహాదారు,సీనియర్ రాజ కీయ నాయకులు,బాన్సు వాడ ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్ రెడ్డి తో మర్యా దప ూర్వకంగా భేటీ అయ్యారు.. స్థానిక సంస్థల ఎన్నికల వ్యూహాలు, తాజా రాజకీయ పరిస్థి తులపై చర్చించారు.. ప్రభుత్వం చేపడ తున్న




# ఏజెన్సీ జీవో నెం 3..!

## ఏజెన్సీ జీవో 3 ఏర్పడిన రోజు

వివరాలు 4లో..

**రామారెడ్డి జనవరి 09 (ప్రజా జ్యోతి)**

గతంలో ప్రభుత్వం 2022, డిశంబర్ 6న విడుదల చేసిన కొత్త జిల్లాల ఉద్యోగుల విభజన ఉత్తర్వు 317 అనేది ఏజెన్సీ గిరిజన ప్రాంతాలకు చెందిన ఏజెన్సీ ఉత్తర్వునెం. 3 ( 2000 ) కు కొంత విఘాతం కలిగించింది. స్థానికతకు ప్రాధాన్యత ఇవ్వక పోవడం వల్ల ఏజెన్సీ జీవో 3 కు విరుద్ధంగా గిరిజనేతర ఉద్యోగులు ముఖ్యంగా ఉపాధ్యాయులు సుమారుగా 40 శాతం మంది ఏజెన్సీలోకి బదిలీ చేయబడ్డారు. 317 జీవో వల్ల ఏజెన్సీ ప్రాతిపదిక బదిలీలు జరుగక పోవడంతో 25 శాతం ఏజెన్సీ గిరిజనులు కూడా మైదాన ప్రాంతాలకి బదిలీ చేయబడ్డారు. దీంతో గిరిజనులకు కనీసం 10 శాతం ఉద్యోగ ఖాళీలు కూడా మిగలలేవు. భవిష్యత్తులో ఏజెన్సీ టీఆర్టీ ఆలోచనే లేదు ! 317 జీవో వల్ల ఏజెన్సీ ప్రాంతాలలో గిరిజనులకు దక్కాల్సిన ఉద్యోగాలకు ఇక తీవ్ర నష్టం జరిగి ఏజెన్సీ జీవో 3 అన్యాక్రాంతం అయింది. ఏజెన్సీ జీవో విడుదలై 2025, జనవరి 10 నాటికి 25 ఏళ్లు పూర్తయిన సందర్భంగా ఏజెన్సీ ఉత్తర్వు గురించి తెలియజేసే ప్రయత్నమే ఈ వ్యాసం.

భారత రాజ్యాంగంలోని 5వ షెడ్యూల్...!

ప్రాంతానికి చెందిన ఉమ్మడి రాష్ట్రంలోని ఏజెన్సీవాసుల ఉపాధ్యాయ నియామకాలకు సంబంధించిన జీవో నెంబర్. 3 ను సుప్రీం కోర్టు 2020 , ఏప్రిల్ 22 న స్టే విధిస్తూ ఏజెన్సీవాసులకు కేవలం 50 శాతం రిజర్వేషన్ పరిమితి విధించింది. అనేక ఒడిదొడుకుల మధ్య జీవో నెం.3



### సదరం క్యాంప్ లకు హాజరైన దివ్యాంగులకు సదరం సర్టిఫికెట్స్ అందేలా చర్యలు తీసుకుంటాం - కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్






### కామారెడ్డి జిల్లా లో దారుణం వైద్యుల నిర్లక్ష్యంతో శిశువు మృతి..

–కామారెడ్డి బ్యూరో, జనవరి 9 (ప్రజాజ్యోతి):కామారెడ్డి జిల్లా ఏరియా ఆసుపత్రిలో దారుణ ఘటన చోటుచేసుకుంది. డాక్టర్ల నిర్లక్ష్యంతో శిశువు వైనం నెలకొంది. ఆసుపత్రికి ఇలాంటిది ఏమీ కొత్తవి కాదు!.? గతంలో ఐసీయూలో ఉన్న రోగులను ఎలుకలు కరిచిన, ఆలస్యంగా వెలుగులోకి వచ్చినా ఘటన నెలకొంది! భార్యలు నర్సులు, ఏఎన్ఎంలు

వివరాలు 3లో..

చైనా మాంజా అమ్మిన, కలిగిఉన్న వారిపై

## చట్టపరమైన కఠిన చర్యలు

పర్యావరణ పరిరక్షణ చట్టం 1986 ప్రకారం అమ్మినా, కొనుగోలు చేసినా నేరమే. చైనా మాంజాను అమ్మితే ఏడేళ్ల జైలు, రూ. 10 వేల జరిమానా..

– జిల్లా వ్యాప్తంగా టాస్క్ ఫోర్స్ దాడులు..

కామారెడ్డి జిల్లా లో ఇప్పటికే 65 బెండల చైనా మాంజా స్వాధీనం, విక్రతలపై కేసు నమోదు...

కామారెడ్డి ఎస్పీ సింధు శర్మ, వెల్లడి

వివరాలు 2లో..



## సంక్రాంతి సంబరాలు 2025 ముగ్గుల పోటీలలో ఐసిడిఎస్ కు మొదటి బహుమతి వీణ, స్రవంతి





**కామారెడ్డి బ్యూరో, జనవరి 9 (ప్రజాజ్యోతి):**

గురువారం సంక్రాంతి సంబరాలు 2025 పురస్కరించుకుని టీఎన్జీవోస్ జిల్లా అధ్యక్షులు నరాల వెంకటరెడ్డి ఆధ్వర్యంలో కామారెడ్డి జిల్లా కలెక్టరేట్ ప్రాంగణంలో అన్ని శాఖల మహిళా ఉద్యోగులకు రంగవల్లుల పోటీలు నిర్వహించబడినవి. కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ అసిస్ సంగ్వాన్ ముఖ్యఅతిథిగా హాజరు కావడం జరిగింది. అలాగే అడిషనల్ కలెక్టర్ విక్టర్, జిల్లా అధికారులు, పాల్గొన్నారు. మహిళా ఉద్యోగులకు ముగ్గుల పోటీలు నిర్వహించినందున, న్యాయ నిర్ణీతలుగా జిల్లా షెడ్యూల్ కులాల సంక్షేమ అధికారి రజిత వ్యవహరించారు. మొదటి బహుమతి వీణ, స్రవంతి ఐసిడిఎస్ డిపార్ట్మెంట్ కు, ద్వితీయ బహుమతి సౌమ్య జమున బీసీ వెల్ఫేర్ డిపార్ట్మెంట్, తృతీయ బహుమతి ప్రియాంక పోస్టల్ శాఖ ఐడిఓసి,నాలుగవ బహుమతి రాజ్యలక్ష్మి స్వప్న ట్రెజరీ డిపార్ట్మెంట్ కి ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న మహిళా ఉద్యోగుల ప్రతి ఒక్కరికి కన్సోలేషన్ బహుమతి ఇవ్వడం జరిగింది. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, మహిళా ఉద్యోగులు అన్ని రంగాల్లో ముందు ఉండి జిల్లా కార్యాలయాల్లో వారి పనులను సంతృప్తికరంగా నిర్వహించుకుని మంచి పేరును తీసుకురావాలని కోరారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న మహిళా ఉద్యోగులకు అభినందనలు తెలియజేశారు. కార్యక్రమంలో జిల్లా టిఎన్జీవోస్ కోశాధికారి దేవరాజు ఉపాధ్యక్షులు, లక్ష్మణ్, రాజ్యలక్ష్మి జాయింట్ సెక్రటరీ రాజమణి, ఆర్గనైజింగ్ సెక్రటరీ సంతోష్ కుమార్, ఈసీ నెంబర్లు సాయినాథ్ రంజిత్, దత్తాద్రి, అర్బన్ కార్యవర్గం నుండి శ్రీనివాస్ రెడ్డి అధ్యక్షులు సృజన్ కార్యదర్శి పవన్, నితిన్ మహిళా ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

## క్యూఆర్ కోడ్ ద్వారా ఫిర్యాదు దారుల ఫీడ్ బ్యాక్ సేకరణ

**-కామారెడ్డి ఎస్పీ సింధు శర్మ**






**కామారెడ్డి బ్యూరో, జనవరి 9 (ప్రజాజ్యోతి)** తెలంగాణ రాష్ట్ర డీజీపీ డా. జితేందర్ గురువారం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ఈ క్యూ ఆర్ కోడ్ వాల్ పోస్టర్ ను ఆవిష్కరించడం జరిగింది. రాష్ట్రంలో అన్ని జిల్లాల పోలీస్ అధికారులతో క్యూఆర్ కోడ్ వాల్ పోస్టర్ సంబందించిన ప్రాధాన్యతను తెలిపారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ అనంతరం కామారెడ్డి జిల్లా పోలీస్ కార్యాలయంలో తెలంగాణ పోలీస్ సిటిజెన్ ఫీడ్ బ్యాక్ పోస్టర్ ను ఆవిష్కరించిన కామారెడ్డి జిల్లా సింధు శర్మ, ఈ సందర్బంగా ఎస్పీ సింధు శర్మ మాట్లాడుతూ,తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా తెలంగాణ పోలీస్ సేవలపై జిల్లా ప్రజల అభిప్రాయాలను సేకరించడం జరుగుతుంది. గురువారం ఆవిష్కరణ జరిగిన పోస్టర్ క్యూ ఆర్ కోడ్ ను స్కాన్ చేసి లింక్ (%ట్ప్రజూం://నతీ.ఎవ-నతీ.ఎశీఎ/గ్గమీఇ-ుణఎ%) ఓపెన్ చేసి అందులో తెలుపబడిన విధంగా, 1)ఫిర్యాదులు, 2)ఎఫ్.ఐ.ఆర్ 3)ఈ-చలాన్ (ట్రాఫిక్ ఉల్లాంఘనలు ), 4)పాస్ పోర్ట్ ధ్రువీకరణ మరియు 5),ఇతర అంశాల పై ప్రజలు పోలీసు సేవల పట్ల తమ అభిప్రాయాలను తెలపాలని కోరారు. ఈ క్యూఆర్ కోడ్ ప్రతి ఒక్క పోలీస్ స్టేషన్ లలో ప్రజలకు సులభంగా కనిపించే విధంగా రిసెప్షన్ సెంటర్, స్టేషన్ హౌస్ అధికారి రూమ్ లో ప్రజలు వేచి ఉండే గదిలో, బయటి ప్రవేశ ద్వారం వద్ద అందుబాటులో ఉంటుందని తెలిపారు. ప్రజల వారి వారి అభిప్రాయాలు తెలియజేయాలని సీందుశర్మ అన్నారు. ఈ కార్యక్రమంలో కామారెడ్డి ఏ ఎస్ పి చైతన్య రెడ్డి, స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ తిరుపయ్య, సిసిఎస్ ఇన్స్పెక్టర్ శ్రీనివాసు, సిఐ జార్జ్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

### చైనా మాంజా అమ్మిన, కలిగిఉన్న వారిపై

# చట్టపరమైన కఠిన చర్యలు

**పర్యావరణ పరిరక్షణ చట్టం 1986 ప్రకారం అమ్మినా, కొనుగోలు చేసినా నేరమే. చైనా మాంజాను అమ్మితే ఏడేళ్ల జైలు, రూ. 10 వేల జరిమానా..**

**- జిల్లా వ్యాప్తంగా టాస్క్ ఫోర్సు దాడులు..**

**కామారెడ్డి జిల్లా లో ఇప్పటికే 65 బెండల చైనా మాంజా స్వాధీనం, విక్రతలపై కేసు నమోదు...**

**కామారెడ్డి ఎస్పీ సింధు శర్మ, వెల్లడి**



**కామారెడ్డి బ్యూరో, జనవరి 9 (ప్రజాజ్యోతి):**

కామారెడ్డి జిల్లాలో చైనా మాంజా అమ్మిన, కలిగిఉన్న వారిపై చట్టపరమైన కఠిన చర్యలు తీసుకుంటామని కామారెడ్డి జిల్లా ఎస్పీ సింధు శర్మ అన్నారు. ఇప్పటివరకు జిల్లా వ్యాప్తంగా టాస్కోర్స్ సిబ్బంది దాడులు చేసి 65 బెండల చైనా మాంజా స్వాధీనం చేసుకొని పిక్రీతలపై కేసు నమోదు చేశామన్నారు. చైనా మాంజ పై నిషేధం ఉందని, అయినప్పటికీ అక్కడక్కడా కొంత మంది అమ్మకాలు జరుపుతున్నారన్న సమాచారంతో. దేవునిపల్లి పోలీస్ స్టేషన్ పరిదిలో ఒక కేసు నమోదు చేసి 65 బెండల్స్ చైనా మాంజా సీజ్ చేసి కేసు నమోదు ఏమన్నారు. చైనా మాంజా ఉన్నట్లయితే వారు తమ పరిధిలోని పోలీస్ స్టేషన్ యందు అప్పగించాలని సూచించారు. చైనా మాంజా ఎవ్వరైనా అమ్మిన, కలిగిఉన్న, ఉపయోగిస్తున్నట్టు సమాచారం అందినట్టయితే,టాస్క్ ఫోర్స్ సిబ్బంది, సి సి యస్ సిబ్బందితో దాడులు నిర్వహించడం జరుగుతుందని ,జిల్లాలో ఎవరైనా చైనా మాంజా అమ్మిన, దాని వలన ఎవరికైనా ప్రమాదం జరిగిన వారిపై చట్టపరమైన కఠిన చర్యలు తప్పవని సింధు శర్మ ఒక ప్రకటనతో తెలిపారు. రాబోయే సంక్రాంతి పండగ సందర్భంగా చైనా మాంజ ఎక్కువగా విక్రయించే దుకాణాల పై అధికారులు తనిఖీ లు నిర్వహించడం జరుగుతుందని, నైలాన్, సింథటిక్ దారాలతో తయారు చేసే ఈ చైనా మాంజాలతో పర్యవరణానికి విపత్తుగా మారడం తో పాటు చైనా మాంజ వల్ల ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని , చైనా మాంజా విక్రయాలు, వినియోగంపై ప్రత్యేక దృష్టి సారించడం జరుగుతుందని అన్నారు. చైనా మాంజను ఉపయోగించి గాలి పటాలు ఎగురవేసే క్రమంలో ఎన్నో పక్షులు, సాధారణ ప్రజలు కూడా ప్రమాదానికి గురవుతారు. అదే క్రమంలో గాలిపటాలు ఎగురవేసే వ్యక్తులు కూడ ప్రమాదానికి గురైన సందర్భాలు అనేకం ఉన్నాయని అన్నారు. పర్యావరణ పరిరక్షణ చట్టం 1986 ప్రకారం అమ్మినా, కొనుగోలు చేసినా నేరమే. చైనా మాంజాను అమ్మితే ఏడేళ్ల జైలు, రూ. 10 వేల జరిమానా ఉందని ,ఎవ్వరికైనా ఎలాంటి సమాచారం ఉన్నను టాస్క్ ఫోర్స్ లేదా సిసియస్ సిఐ శ్రీ శ్రీనివాస్, 8712686112, సమాచారం ఇచ్చిన వారి వివరాలు గోప్యంగా ఉంచడం జరుగుతుందన్నారు.

## సదరం క్యాంప్ లకు హాజరైన దివ్యాంగులకు సదరం సర్టిఫికెట్స్ అందేలా చర్యలు తీసుకుంటాం - కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్




**కామారెడ్డి బ్యూరో, జనవరి 9 (ప్రజాజ్యోతి):**

దివ్యాంగుల సమస్యలు పరిష్కరించడానికి సమావేశాలు నిర్వహించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ తెలిపారు. గురువారం కలెక్టరేట్ మినీ సమావేశ మందిరంలో పలు శాఖల అధికారులు, దివ్యాంగుల సంఘాల ప్రతినిధులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ఈ సమావేశంలో సంఘాల ప్రతినిధులు లేవనెత్తిన అంశాలకు సంబంధించినవి పరిస్కరించడాని, చర్యలు చేపట్టడం జరుగుతుందని తెలిపారు. సదరం క్యాంప్ లకు హాజరైన దివ్యాంగులకు సదరం సర్టిఫికెట్స్ అందేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. రెండు, నాలుగు సంవత్సరాల కాలానికి ఇచ్చే సదరం సర్టిఫికెట్స్ కు మీ సేవా ద్వారా ఆన్లైన్ లో దరఖాస్తు చేసుకోవడానికి కలుగుతున్న ఇబ్బందులను పరిష్కరించేందుకు ఉన్నతాధికారులకు లేఖలు రాస్తామని తెలిపారు. దివ్యాంగుల సమస్యలపై అర్జీలను ప్రతీ సోమవారం నిర్వహించే ప్రజావాణిలో సమర్పించవచ్చునీ తెలిపారు. ఆర్టీసీ బస్సుల్లో ప్రత్యేకంగా సీట్ల కేటాయింపు విషయంలో డిపో మేనేజర్ లతో చర్చించి చర్యలు తీసుకొంటామని తెలిపారు. దివ్యాంగులకు స్వయం సహాయక గ్రూప్ లు ఉన్నప్పటికీ వాటిని పూర్తి స్థాయిలో నడిచే విధంగా చర్యలు తీసుకొని ఋణాలు ఇప్పించే విధంగా చర్యలు తీసుకోవాలని జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారిని ఆదేశించారు. అదేవిధంగా ఉపాధి హామీ పథకం క్రింద 150 రోజుల పని దినాలు కల్పించాలని తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లో దివ్యాంగులకు పోస్టల్ శాఖ ద్వారా కాకుండా బ్యాంకు ఖాతాల ద్వారా చెల్లించేందుకు పరిశీలించి చర్యలు తీసుకుంటామని తెలిపారు. రెండు పడక గదుల ఇళ్ల కేటాయింపులో 5 శాతం కేటాయించాలని కోరిన మేరకు చర్యలు చేపడతామని తెలిపారు. ప్రజాపాలనలో దరఖాస్తు చేసుకున్న వారికి ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలకు సహకరిస్తామని తెలిపారు. రైల్వే పాసుల విషయంలో రైల్వే అథారిటీ వారికి లేఖలు రాస్తామని తెలిపారు. అలీంకో వారిచే క్యాంపులు నిర్వహించేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. చౌక ధరల దుకాణాల కేటాయింపులు ఆయా ఆర్డీఓ లతో మాట్లాడి చర్యలు చేపడతామని అన్నారు. ప్రతీ కార్యాలయంలో ర్యాంపు నిర్మించే విధంగా ఆదేశాలు జారీ చేస్తామని తెలిపారు. అంతకుముందు దివ్యాంగుల సంఘాల ప్రతినిధులు పలు సమస్యలపై కలెక్టర్ కు వివరించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ (రెవిన్యూ) వి.విక్టర్, అదనపు ఎస్పీ నరసింహారెడ్డి, జిల్లా సంక్షేమ అధికారిణి ప్రమీల, జిల్లా ఎస్సీ సంక్షేమ అధికారిణి రజిత, జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి సురేందర్, జిల్లా విద్య శాఖాధికారి రాజు, ఎల్.డి.ఏం. రవికాంత్, జడ్పీ సీఈవో చందర్, పలు శాఖల అధికారులు, సంఘాల ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయులు సమయపాలన పాటించకపోతే చర్యలు

**-మండల విద్యాధికారి భాస్కర్ రెడ్డి**

**నాగిరెడ్డిపేట్,జనవరి 09(ప్రజాజ్యోతి):**

ఉపాధ్యాయులు సమయపాలన పాటించకపోతే కఠిన చర్యలు ఉంటాయని మండల విద్యాధికారి భాస్కర్ రెడ్డి అన్నారు. గురువారం మండల కేంద్రంలోని మండల విద్యా వనరుల కేంద్రంలో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ఉపాధ్యాయులు సమయ పాలనా పాటించడం లేదని పలు గ్రామాల నుంచి ఫిర్యాదులు వస్తున్నాయని పాఠశాలలోని ఉపాధ్యాయులు సమయ పాలనా పాటించాలని. ఉపాధ్యాయులు విధుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే సమయానికి పాఠశాలలకు హాజరుకాకపోతే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఉపాధ్యాయులు సమయపాలన పాటించకపోవడం వలన విద్యార్థులు తరగతి గదుల వెలుపల వేచి ఉండాల్సిన పరిస్థితి ఏర్పడుతుందని ఆయన తెలిపారు.



# రోడ్డు భద్రత ప్రమాణాలు పాటించాలి

## -కామారెడ్డి సబ్ డివిజన్ ఏ ఎస్ పి చైతన్య రెడ్డి





**కామారెడ్డి బ్యూరో, జనవరి 9 (ప్రజాజ్యోతి):** రోడ్డు భద్రత ప్రమాణాలు పాటించకుండా ప్రజలు ప్రమాదాల బారిన పడి ప్రాణాలు కోల్పోతున్నారని కామారెడ్డి సబ్ డివిజన్ ఏ ఎస్ పి చైతన్య రెడ్డి అన్నారు. గురువారం కామారెడ్డి జిల్లా కేంద్రంలోని భవిత పాఠశాలలో" తెలంగాణ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ అసోసియేషన్,ఆధ్వర్యంలో నిర్వహించిన రోడ్డు భద్రత వారోత్సవాల్లో భాగంగా సబ్ డివిజన్ ఏఎస్పీ ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. ఈ కార్యక్రమాన్ని నిర్వహించిన ఐటీ అసోసియేషన్ సెక్రెటరీ చెల్లపురం శ్రీకాంత్ ను సబ్ డివిజన్ ఏ ఎస్ పి అభినందించారు. ఈ కార్యక్రమంలో జిల్లా రవాణా శాఖ అధికారి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ ప్రతి ఒక్కరు తప్పనిసరిగా హెల్మెట్,సీట్ బెల్ట్ ధరించి వాహనాల నడపాలని అందరూ లైసెన్స్ కలిగి ఉండాలని డ్రైవింగ్ లో ఉన్న చిన్న చిన్న జాగ్రత్తలు తీసుకొని ప్రమాదాల బారి నుండి తప్పించుకొని ముందుకు వెళ్లాలన్నారు. జిల్లా సెక్రెటరీ శ్రీకాంత్ మాట్లాడుతూ పిల్లలకు తల్లిదండ్రులు పిల్లలకు వాహనాలను ఇచ్చే ముందు ఆలోచించాలని,డ్రైవింగ్ లైసెన్స్ లేని పిల్లలకు వాహనాలు ఇవ్వరాదని గుర్తు చేశారు. సెల్ ఫోన్ మాట్లాడుతూ, డ్రైవింగ్ చేయవద్దని ప్రతి ఒక్కరు ట్రాఫిక్ సిగ్నల్స్ పాటించాలని ప్రతి సంవత్సరం జనవరిలో నిర్వహించే రోడ్డు భద్రత వారోత్సవాల్లో భాగంగా ఈ అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగిందని, ఆయన ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా రవాణా శాఖ అధికారి శ్రీనివాస్ రెడ్డి, అసిస్టెంట్ మోటర్ ఇన్స్పెక్టర్ కృష్ణ తేజ, ఇర్షాద్ ఆలీ,శంకర్,పాఠశాల కరస్పాండెంట్ రాజశేఖర్ రావు, ఉపాధ్యాయులు ప్రవంతి,శ్రావణ లక్ష్మి,మౌనిక,కిరణ్, కోటేశ్వరరావు, టీటో,అజయ్,నవీన్,సతీష్,విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# నకిలీ ఎంబీబీఎస్, ఎండీ, జనరల్ మెడిసిన్, పిల్లల వైద్యుడి అరెస్టు

## -కామారెడ్డి ఏఎస్పీ చైతన్య రెడ్డి



**కామారెడ్డి బ్యూరో, జనవరి 9 (ప్రజాజ్యోతి):** నకిలీ ఎంబీబీఎస్, ఎండీ, జనరల్ మెడిసిన్, పిల్లల వైద్యుడిని కామారెడ్డి ఏఎస్పీ చైతన్య రెడ్డి అరెస్టు చేశారు. ఆర్ఎంపీ వైద్యుల వద్ద చికిత్స వివరాలు తెలుసుకుని కామారెడ్డితో పాటు పలు ప్రాంతాల్లో వైద్యుడిగా చలామణి అవుతున్న వ్యక్తి గుట్టురట్టు చేశారు కామారెడ్డి పోలీసులు. తెలంగాణ మెడికల్ కౌన్సిల్ ఫిర్యాదు మేరకు నకిలీ వైద్యుడిని గుర్తించి అరెస్ట్ చేశారు. గురువారం కామారెడ్డి ఏఎస్పీ చైతన్య రెడ్డి వివరాలు వెల్లడించారు. మంచిర్యాల జిల్లా మందమర్రి మండలం రామకృష్ణాపూర్ గ్రామానికి చెందిన ముల్కల రవీందర్ డిగ్రీ ఫెయిల్ అయ్యాడు. అయితే డబ్బు సంపాదనే లక్ష్యంగా ఆర్ఎంపీ వైద్యుల వద్ద చికిత్స నేర్చుకున్నాడు. తన పేరును రవీందర్ రెడ్డిగా ఫోటో షాప్ లో ఆధార్ కార్డు, నకిలీ సర్టిఫికెట్ తయారు చేసి ఫోటో మార్పు చేసుకున్నాడు. ఫేక్ సర్టిఫికెట్‌తో కామారెడ్డి స్టార్ హాస్పిటల్‌లో, ఆరోగ్య ఆస్పత్రిలో, లింగంపేట భీమరాజు ఆస్పత్రిలో ఎంబీబీఎస్, ఎండీ, జనరల్ మెడిసిన్, పిల్లల వైద్యుడిగా కొనసాగాడు. ఖానాపూర్‌లోని షణ్ముఖ ఆస్పత్రిలో పిల్లల వైద్యుడిగా పని చేయడానికి ఈనెల 6న అడ్వాన్స్ గా రూ. 2 లక్షలు తీసుకున్నాడు. అయితే రవీందర్ రెడ్డి అనే వ్యక్తి అసలు వైద్యుడే కాదని తెలంగాణ మెడికల్ అసోసియేషన్ ఫిర్యాదు మేరకు అతడిని పోలీసులు అరెస్ట్ చేశారు. ఇతని వద్ద నుంచి ఫేక్ ఆధార్ కార్డు, సర్టిఫికెట్లు, మొబైల్ ఫోన్, ల్యాప్ టాప్ స్వాధీనం చేసుకున్నామని, కోర్టులో హాజరు పరుస్తామని ఏఎస్పీ వెల్లడించారు. ఈ సమావేశంలో కామారెడ్డి పట్టణ, రూరల్ సీఐలు చంద్రశేఖర్ రెడ్డి, రామన్, సీసీఎస్ సీఐ శ్రీనివాస్, ఎస్సైలు శ్రీరామ్, రాజు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## కామారెడ్డి జిల్లా లో దారుణం

# వైద్యుల నిర్లక్ష్యంతో శిశువు మృతి..



**-కామారెడ్డి బ్యూరో, జనవరి 9 (ప్రజాజ్యోతి):** కామారెడ్డి జిల్లా ఏరియా ఆసుపత్రిలో దారుణ ఘటన చోటుచేసుకుంది. డాక్టర్ల నిర్లక్ష్యంతో శిశువు వైనం నెలకొంది. ఆసుపత్రికి ఇలాంటిది ఏమీ కొత్తవి కాదు!.? గతంలో ఐసీయూలో ఉన్న రోగులను ఎలుకలు కరిచిన, ఆలస్యంగా వెలుగులోకి వచ్చినా ఘటన నెలకొంది! భార్యలు నర్సులు, ఏఎన్ఎంలు భర్తలు పాత్రికేయులు, ఆస్పత్రి సిబ్బంది సీరియస్ గా బయటకు పోకుండా చూసినప్పటికీ ఆ నోట ఈ నోట బాధితులు సమాచారము ఇవ్వడంతో ఆలస్యం ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది! భార్యలు ఉద్యోగులు, భర్తలు పాత్రికేయులు? నీకెంత నాకెంత మామ అనిపిస్తూ? ఇలాంటి ఘటనలు బయటకు రాకుండా నొక్కేస్తున్నారు? సామాన్యుల పరిస్థితి అగమ్య గోచారం! శానిటేషన్, సెక్యూరిటీ, ఫుడ్ కాంట్రాక్టర్, ఇతరత్రా కాంట్రాక్టర్లు, డాక్టర్లు, బ్రోకర్లు, బయటకు పోకుండా తతంగం నడిపిస్తున్నారని సామాన్యుల ఆవేదన? కడుపులో నో స్తే గాని గోలి అవసరం రాదు! అలాంటిది పురిటి నొప్పులు పరిస్థితి తన ప్రాణాల పోయినా సరే అంటూ ప్రసవ వేదన అనుభవిస్తున్న, తన బిడ్డకు జన్మిస్తున్న తల్లి? చదువు కొన్న కొంతమంది నర్సులు, సిస్టర్లు, ఏఎన్ఎంలు, కాంట్రాక్టు సిబ్బంది, ప్రాణాలు తియడానికి సిద్ధంగా ఉన్నారనే ది,నగ్నసత్యం, ఇదే ఆసుపత్రిలో గతంలో శిశువు విక్రయాంతో కామారెడ్డి ఆస్పత్రి రాష్ట్రంలోనే మొదటి స్థానంలో నిలిచింది. రాసిన పాత్రికేయుడ్ని ఇబ్బందులకు గురిచేసారు. నూతనంగా వచ్చిన ఎ ఎస్ పి పకడ్బందీగా గురిపెట్టడంతో అసలు విషయం బయటపడడం జరిగిందని ప్రజల భవనం? ఇలాంటి అధికారులు ఉంటే కామారెడ్డి జిల్లా బాగుంటుందని కోరుకుంటున్నారు. కామారెడ్డి జిల్లా ఆస్పత్రిలో శిశువు జన్మించిన కాసేపటికే మృతి చెందిన ఘటన గురువారం తెల్లవారుజామున చోటు చేసుకుంది. కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం.. పాల్వంచ మండల కేంద్రానికి చెందిన భవానికి బాన్సువాడ మండలం కొత్తపల్లి గ్రామానికి చెందిన సాయిలుతో గతంలో వివాహమైంది. భవానికి బుధవారం మధ్యాహ్నం పురిటి నొప్పులు రావడంతో జిల్లా ఆస్పత్రికి ప్రసవం కోసం తీసుకువచ్చారు. పరీక్షించిన వైద్యులు సాధారణ ప్రసవం కోసం ప్రయత్నించారు. కుటుంబ సభ్యులు ఆపరేషన్ చేయాలని వేడుకున్నా వినిపించుకోలేదు. నొప్పులు ఎక్కువ కావడంతో గురువారం తెల్లవారుజామున 4 గంటలకు ఆపరేషన్ చేయగా ఆడపిల్ల జన్మించింది. మొదటి కాన్పులో మహాలక్ష్మి పుట్టిందని సంతోషించే లోపే శిశువు మృతి చెందింది. దీంతో కుటుంబ సభ్యులు వైద్యులతో వాగ్వాదానికి దిగారు. తాము చెప్పినట్టుగా బుధవారమే ఆపరేషన్ చేసి ఉంటే బిడ్డ బతికేదని, వైద్యుల నిర్లక్ష్యంతో బిడ్డను చంపేశారని ఆరోపించారు. తమకు న్యాయం చేయాలని వేడుకున్నారు

# మిస్సింగ్ కేసు నమోదు - పట్టణ సీఐ చంద్రశేఖర్ రెడ్డి



**కామారెడ్డి బ్యూరో, జనవరి 9 (ప్రజాజ్యోతి):** కామారెడ్డి పట్టణంలోని బడా కసబ్ గల్లి కి చెందిన మహమ్మద్ అజీజ్ ప్యారా వంద్, (35) వృత్తి, పెయింటింగ్,తేదీ 30-9-2024 న మధ్యాహ్నం 12:30 గంటలకు ఇంటి నుండి వెళ్లి, ఇప్పటివరకు ఇంటికి రాలేదని, అతని యొక్క ఫోన్లు స్విచ్ ఆఫ్ ఉందని, తల్లి రబియా ఇచ్చిన ఫిర్యాదు మేరకు మిస్సింగ్ కేసు నమోదు చేయడం జరిగిందని కామారెడ్డి పట్టణ సిఐ చంద్రశేఖర్ రెడ్డి కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నామన్నారు. ఆచూకీ తెలిసినవారు కామారెడ్డి పట్టణ పోలీస్ స్టేషన్ లో తెలియపరచగలరు. ఫోన్ నెంబర్లు: 8712686145, 8712666242.

# స్థానిక ఎన్నికల వ్యూహాలు..



**కామారెడ్డి బ్యూరో, జనవరి 9 (ప్రజాజ్యోతి)** త్వరలో స్థానిక సంస్థల ఎన్నికలుంటా యన్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వ్యాఖ్యల నేపథ్యంలో జుక్కల్ ఎమ్మెల్యే తోట లక్ష్మీ కాంతారావు రాష్ట్ర ప్రభుత్వ వ్యవసాయ సలహాదారు,సీనియర్ రాజకీయ నాయకులు,బాన్సువాడ ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్ రెడ్డి తో మర్యా దపూర్వకంగా భేటీ అయ్యారు.. స్థానిక సంస్థల ఎన్నికల వ్యూహాలు, తాజా రాజకీయ పరిస్థితులపై చర్చించారు.. ప్రభుత్వం చేపడతున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు ప్రజల్లోకి విస్తృతంగా తీసుకువెళ్లటంపై ఇరువురు నేతలు మంతనాలు సాగించా రు.. కామారెడ్డి జిల్లాలోని స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీ సత్తా చాటేలా అనుసరించాల్సిన వ్యూహాలపై చర్చించారు.. సీనియర్ నాయకులైన పోచారంతో కలిసి వివిధ అంశాలపై చర్చించిన ఆయన ప్రతిపక్ష పార్టీల అసత్య ప్రచారాల్ని తిప్పికొట్టాలన్నారు.. ఎప్పుడు ఎన్నికలు జరిగినా కామారెడ్డి జిల్లాలో మెజార్టీ స్థానాలు కాంగ్రెస్ కైవసం చేసుకునేలా ప్రచారం చేయాలన్నారు.. ఎన్నికలపై పార్టీ కార్యకర్తలు, స్థానిక నాయకులకు దిశానిర్దేశంపై మాట్లాడారు. ఎమ్మెల్యేతో పాటు ఎన్నారై, వ్యాపార వేత్త భాస్కర్ రెడ్డి తదితరులు ఉన్నారు..

# ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలుపై గడపగడపకు సర్వే



**నాగిరెడ్డి పేట్,జనవరి 09(ప్రజాజ్యోతి):** మండలంలోని మసాన్ పల్లి ,పల్లె బోగడ తాండ,బొల్లారం గ్రామాలలో ఉన్న కాంగ్రెస్ పార్టీ కోఆర్డినేషన్ కమిటీ ఆధ్వర్యంలో ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ పథకాలు ఆరు గ్యారెంటీ పథకాలపై ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్ మోహన్ ఆదేశాలతో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు గడపగడపకు సర్వేను నిర్వహించారు. ఈ సర్వేలో భాగంగా లబ్ధిదారుల సమస్యలను కార్యకర్తలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జనవరి 26 తర్వాత అర్హులైన లబ్దిదారులకు కొత్త రేషన్ కార్డులతో పాటు,రేషన్ కార్డులోని పేర్లను చేర్చుటకు అలాగే రైతు భరోసా నిధులను కూడా విడుదల చేస్తుందని,అర్హులైన వారికీ ఇందిరమ్మ ఇండ్లకు ప్రభుత్వం చర్యలు చేపడుతుందని అన్నారు. అంతేకాకుండా స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను అధిక మెజారిటీతో గెలిపించాలని కోరుతూ కాంగ్రెస్ పార్టీ లక్ష్యాలు, సంకల్పాలను ప్రజలముందు ఉంచారు. ప్రజల శ్రేయస్సు కోసం కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకొచ్చిన పథకాలను విస్తృతంగా ప్రచారం చేయాలని సూచించారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు శ్రీధర్ గౌడ్, మండల యూత్ అధ్యక్షులు శ్రీరాం గౌడ్,నాయకులు విఠల్ ,బాల్ రెడ్డి,ప్రభు గౌడ్,బన్సి తదితర నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## రాజీవ్ గాంధీ పంచాయతీ రాజ్ సంఘటన సమావేశం



**రామారెడ్డి జనవరి 9 (ప్రజా జ్యోతి)**గాంధీభవన్ లో రాష్ట్ర స్థాయి రాజీవ్ గాంధీ పంచాయతీరాజ్ సంఘటన కార్యవర్గ సమావేశం జరిగింది. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఇంచార్జ్ సుభాష్ యాకర, రాష్ట్ర అధ్యక్షులు సిద్దేశ్వర్, వివిధ జిల్లాల కన్వీనర్లు, జోనల్ కోఆర్డినేటర్స్ పాల్గొనడం జరిగింది. కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ గా బాధ్యతలు చేపట్టినందుకు మొట్ట మొదటి సారిగా కార్యక్రమంలో పాల్గొనడం జరిగిన సందర్భంగా ఘనంగా సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కామారెడ్డి జిల్లా కోఆర్డినేటర్ గీరెడ్డి మహేందర్ రెడ్డి పాల్గొనడం జరిగింది.

## ప్రభుత్వ సంక్షేమ పథకాలు ప్రజలకు చేరువలో ప్రచారం

### - పిఏసిఎస్ చైర్మన్ సదాశివరెడ్డి



**రామారెడ్డి జనవరి 9 (ప్రజా జ్యోతి)** ఉమ్మడి మండల ప్రాథమిక సహకార సంఘం చైర్మన్ సదాశివరెడ్డి సమక్షంలో శాసనసభ్యులు మదన్మోహన్ ఆదేశాలతో సదాశివనగర్ మండల కేంద్రంలో "గడప గడప్ కు ప్రభుత్వ పథకాల ప్రచారం" కార్యక్రమంలో భాగంగా రుణమాఫీ, రైతు భరోసా విడుదలవుతున్న సందర్భంగా రైతులకు శుభాకాంక్షలు తెలుపుతూ, వరినాట్లు వేస్తున్న ప్రాంతంలో కాంగ్రెస్ నాయకులు రైతులను కలుసుకుని కొద్దిసేపు వారితో పాటు పొలం పనులు చేశారు. ఈ సందర్భంగా రైతులకు రుణ మాఫీ, రైతు బరోస, రైతు బీమా, ఉచిత విద్యుత్,ఫ్రీ బస్,యువతకు ప్రభుత్వ ఉద్యోగాలు, నీటి పరిరక్షణ పథకాలు, మరియు ఇతర ప్రభుత్వ పథకాల గురించి వివరించారు. ఈ పథకాలు రైతుల జీవితాలలో తీసుకురానున్న మార్పుల గురించి చర్చించారు. అంతేకాకుండా, స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను అధిక మెజారిటీతో గెలిపించాలని కోరుతూ కాంగ్రెస్ పార్టీ లక్ష్యాలు, సంకల్పాలను ప్రజలముందు ఉంచారు. ప్రజల శ్రేయస్సు కోసం కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకొచ్చిన పథకాలను విస్తృతంగా ప్రచారం చేయాలని సూచించారు. ఈకార్యక్రమంలో అడ్లూర్ ఎల్లారెడ్డి సొసైటీ చైర్మన్ మర్రి సదాశివరెడ్డి, స్థానిక గ్రామ కాంగ్రెస్ అధ్యక్షుడు చిందం రాజయ్య, మండల మైనారిటీ అధ్యక్షుడు సాదిక్ అలీ, మార్కెట్ కమిటీ డైరెక్టర్ సురేష్, వార్డు మెంబర్ జగ్గ బాల్ రాజు, ఎస్సీ సెల్ అధ్యక్షుడు సింగరాయపల్లి రాజేందర్, కొమ్ము సాయిలు,కుమ్మరి రాజన్న, డా. గణేష్, ఫయాజ్ తదితరులు పాల్గొన్నారు.

## మహిళలను పారిశ్రామిక వేత్తలుగా తీర్చి దిద్దడమే ప్రభుత్వ లక్ష్యం

### -సంస్థాగత నిర్మాణం జిల్లా ప్రాజెక్ట్ మేనేజర్ సుధాకర్



**నాగిరెడ్డి పేట్, జనవరి 09(ప్రజాజ్యోతి):** మహిళలను పారిశ్రామిక వేత్తలుగా తీర్చి దిద్దడమే ప్రభుత్వ లక్ష్యమని సంస్థాగత నిర్మాణం జిల్లా ప్రాజెక్ట్ మేనేజర్ సుధాకర్ అన్నారు .గురువారం నాగిరెడ్డిపేట మండల కేంద్రంలోని మండల సమైక్య కార్యాలయంలో గ్రామ సంఘము అసిస్టెంట్లకు 1995 మ్యాక్స్ చట్టం ప్రకారం మార్పు చేయబడిన నిబంధనలు ఉపవిధులపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డ్వాక్రా మహిళలను పారిశ్రామిక వేత్తలుగ తీర్చి దిద్దడం కోసం ప్రభుత్వం సంఘాల ద్వారా సోలార్ విద్యుత్ ప్లాంట్లను ఏర్పాటు చేయనున్నట్టు తెలిపారు. జిల్లాలో 17 వేల 58 సంఘాలున్నాయని, 1లక్ష 78 వేల సభ్యులున్నారని ఈ సంఘాలకు ఈ ఆర్థిక సంవత్సరంలో 802 కోట్ల రూపాయల రుణాలు అందించాలన్న లక్ష్యమని ఇప్పటి వరకు 9 వేల 35 సంఘాలకు 613 కోట్ల రుణాలు అందించి 76 శాతం లక్ష్యం సాదించామన్నారు. గ్రామ సంఘాలలో ప్రతి సభ్యురాలు తప్పనిసరిగా తమ సభ్యత్వాన్ని రెన్యువల్ చేసుకోవాలని సూచించారు. రెన్యువల్ చేసుకున్న సభ్యురాలికి మాత్రమే 1995 మ్యాక్స్ చట్టం ఓటు హక్కు వినియోగించుకునే అవకాశం ఉంటుందని అన్నారు. జిల్లాలో సోలార్ విద్యుత్ ప్లాంట్ల ఏర్పాటు కోసం 150 ఎకరాలులో భూ సేకరణ నిర్వహిస్తున్నట్టు తెలిపారు. ఒక్కో సోలార్ ప్లాంట్ ఏర్పాటు కోసం 4 ఎకరాల(ప్రభుత్వ,ఎండోమెంట్,ఇరిగేషన్) భూమి అవసరం ఉంటుందని సోలార్ ఏర్పాటు కోసం 3 కోట్ల రూపాయల వెచ్చిస్తున్నట్టు ఆయన తెలిపారు. ఇందులో 10 శాతం సంఘాలు కంట్రిబ్యూషన్ చెల్లించవలసి ఉంటుందని మిగతా 2 కోట్ల 70 లక్షలు బ్యాంక్ లింకేజి ద్వారా రుణం ఇస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏపీఎం జగదీష్ కుమార్,ఐకేపీ అధ్యక్షురాలు శాంత సీసీ లు పాల్గొన్నారు.

# అన్యాక్రాంతమైన ఏజెన్సీ జీవో నెం 3..!



### ఏజెన్సీ జీవో 3 ఏర్పడిన రోజు

గుమ్మడి లక్ష్మీనారాయణ,

సామాజిక రచయిత

**రామారెడ్డి జనవరి 09 (ప్రజా జ్యోతి)**
గతంలో ప్రభుత్వం 2022, డిశంబర్ 6 న విడుదల చేసిన కొత్త జిల్లాల ఉద్యోగుల విభజన ఉత్తర్వు 317 అనేది ఏజెన్సీ గిరిజన ప్రాంతాలకు చెందిన ఏజెన్సీ ఉత్తర్వు నెం. 3 ( 2000 ) కు కొంత విఘాతం కలిగించింది. స్థానికతకు ప్రాధాన్యత ఇవ్వక పోవడం వల్ల ఏజెన్సీ జీవో 3 కు విరుద్ధంగా గిరిజనేతర ఉద్యోగులు ముఖ్యంగా ఉపాధ్యాయులు సుమారుగా 40 శాతం మంది ఏజెన్సీలోకి బదిలీ చేయబడ్డారు. 317 జీవో వల్ల ఏజెన్సీ ప్రాతిపదిక బదిలీలు జరుగక పోవడంతో 25 శాతం ఏజెన్సీ గిరిజనులు కూడా మైదాన ప్రాంతాలకి బదిలీ చేయబడ్డారు. దీంతో గిరిజనులకు కనీసం 10 శాతం ఉద్యోగ ఖాళీలు కూడా మిగలలేవు. భవిష్యత్తులో ఏజెన్సీ టీఆర్టీ ఆలోచనే లేదు! 317 జీవో వల్ల ఏజెన్సీ ప్రాంతాలలో గిరిజనులకు దక్కాల్సిన ఉద్యోగాలకు ఇక తీవ్ర నష్టం జరిగి ఏజెన్సీ జీవో 3 అన్యాక్రాంతం అయింది. ఏజెన్సీ జీవో విడుదలై 2025, జనవరి 10 నాటికి 25 ఏళ్లు పూర్తయిన సందర్భంగా ఏజెన్సీ ఉత్తర్వు గురించి తెలియజేసే ప్రయత్నమే ఈ వ్యాసం.

**భారత రాజ్యాంగంలోని 5వ షెడ్యూల్...!**

ప్రాంతానికి చెందిన ఉమ్మడి రాష్ట్రంలోని ఏజెన్సీవాసుల ఉపాధ్యాయ నియామకాలకు సంబంధించిన జీవో నెంబర్. 3 ను సుప్రీం కోర్టు 2020 , ఏప్రిల్ 22 న స్టే విధిస్తూ ఏజెన్సీవాసులకు కేవలం 50 శాతం రిజర్వేషన్ పరిమితి విధించింది. అనేక ఒడిదొడుకుల మధ్య జీవో నెం. 3 పాక్షికంగా అయినా అమలవుతూ 2025 జనవరి 10 నాటికి 25 ఏళ్లు పూర్తి కాగా గత తెలంగాణ ప్రభుత్వం విడుదల చేసిన జీవో 317 వల్ల ఏజెన్సీ జీవో 3 కు సంపూర్ణ గ్రహణం పట్టింది. రాష్ట్రంలోని షెడ్యూల్డు గిరిజన ప్రాంతాల్లో విద్యా ప్రమాణాలు, ఉద్యోగ నియామకాలు చిరకాలంగా అస్తవ్యస్తంగా ఉంటున్న సంగతి తెలిసిందే. ఆంధ్రప్రదేశ్ గిరిజనుల అక్షరాస్యత 48.80 శాతం కాగా తెలంగాణలో 49.5 శాతం నమోదుతో ప్రత్యేకించి ఏజెన్సీ గిరిజనులు 25 శాతం కూడా మించలేదంటే అక్షర లక్ష్యానికి వారు యోజనాల దూరం లోనే ఉన్నారన్న విషయం జీవో 3 ను వ్యతిరేకిస్తున్న వారికి గాని ఏజెన్సీలోని గిరిజనేతరులకు గాని తెలియదా? ఏజెన్సీ స్థాయి ఉద్యోగాలకే గిరిజనులు పరిమితం కావడం తప్ప ఏజెన్సీ ప్రాంతాల్లో రిజర్వేషన్ కు విరుద్ధంగా తహసీల్దార్, ఎంపీడీఓ, ఎఫ్ఆర్వో స్థాయి పోస్టుల్లో నియమింపబడుతున్నా ఏజెన్సీ వారు ఏనాడైనా వ్యతిరేకించారా? భారత రాజ్యాంగంలోని 5వ షెడ్యూల్ అనుసరించి 1986లో జారీ అయిన ఏజెన్సీ జీవో నెంబర్ 275, జీవో 3 లను గిరిజనేతరులు ఆది నుండి అడ్డుపడటం రాజ్యాంగ స్ఫూర్తికి విఘాతం కలిగించడమే కాదు హక్కుల ఉల్లంఘన కూడా. ఎందుకంటే ఆర్టికల్ 19 క్లాజు 1(డి), 1(ఇ), క్లాజు 5 ప్రకారం ఒక వ్యక్తి ఏ ప్రాంతంలోనైనా జీవించవచ్చు కానీ ఆ ప్రాంతంలోని ఒక వర్గం యొక్క ప్రత్యేకమైన హక్కులను పొందే అర్హత మాత్రం లేదు.

**1975 – 76 లో ఏజెన్సీ గిరిజనుల...!**

సర్వతోముఖాభివృద్ధికి ఉమ్మడి రాష్ట్రంలోని తొమ్మిది జిల్లాల పరిధిలో ఉట్నూరు , భద్రాచలం, ఏటూరు నాగారం, శ్రీశైలం , పార్వతీపురం , పాడేరు , కేఆర్ పురం , రంపచోడవరం , సీతంపేటల లో సమగ్ర అభివృద్ధి సంస్థలు (ఐటిడిఏలు) ఏర్పడ్డాయి. వీటి పరిధిలోని సుమారు 5948 షెడ్యూల్ ఏజెన్సీగూడేల్లో విద్యావసతులు, నియామకాలు, పదోన్నతులు వాటి పర్యవేక్షణకు సంబంధించి 1986 నుంచి 2022 వరకు నెలకొన్న పరిస్థితులు చూస్తే ఏజెన్సీలో 'అడవి కాచిన వెన్నెల' ను స్ఫురింపజేస్తున్నాయి. గడిచిన 22 ఏళ్లలో ఏజెన్సీ ప్రాంతాల్లో స్థానిక ఆదివాసీలకే 100 శాతం ఉద్యోగాలు కల్పించే జీవో 3 ప్రకారం విద్యాశాఖలో 50 శాతం కూడా భర్తీకాలేదంటే ప్రభుత్వ వైఫల్యం అక్షర సత్యం. ఏజెన్సీ పై ప్రభుత్వ ఉదాసీనతకు తోడు అధికారుల అలసత్వం రాజకీయ జోక్యం వెరసి ఏజెన్సీలో విద్యా , సంక్షేమ , ఉద్యోగ నియామకాలు , పదోన్నతులు కూడా లొసుగులమయంగా మారి ఏజెన్సీ పై అవగాహన లేమి కళ్ళకు కడుతోంది. ఏజెన్సీ ఉత్తర్వు విడుదలైన నాటి నుండి దాని అమలులో ఏర్పడిన ఒడిదొడుకులు వర్ణణాతీతం.

**గిరిజనులు అత్యధికంగా నివసించే....!**

ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో మాజీ ముఖ్య మంత్రి స్వర్గీయ ఎన్టీ రామారావు 1986లో పర్యటించినప్పుడు చదువుకు దూరమైన గోండు, కోలాం తదితర ఆదిమ తెగల వారి కొరకు స్థానిక గిరిజన పాఠశాలలను స్థాపించాలని అప్పటి ప్రభుత్వ ముఖ్య కార్యదర్శి ఎస్ .ఆర్. శంకరన్ గారికి సూచించారు. ఏజెన్సీలో పదవ తరగతి లోపు చదువుకున్న స్థానికులనే వారి మాతృభాష భోధించే విధంగా (రాజ్యాంగంలో ఆర్టికల్ 356 ప్రకారం ) ఉపాధ్యాయులను భర్తీ చేయాలని 1986 , నవంబర్ 5న జీవో నెం . 275 ను ప్రభుత్వం జారీ చేసింది. తొమ్మిది ఐటిడిఏల పరిధిలో 1986 నుంచి 1988 వరకు ఏకోపాధ్యాయ పాఠశాలలను (సింగిల్ టీచర్ స్కూల్స్) నెలకొల్పి స్థానికులనే నియమించారు. ఏజెన్సీలోని గిరిజనేతర అభ్యర్థులు (ఉపాధ్యాయ శిక్షణ కలిగినవాళ్ళు) 5వ షెడ్యూల్ లోని 5వ పేరాంశం ప్రకారం షెడ్యూల్డ్ ఏజెన్సీ నుంచి మినహాయింపు కోరుతూ... ట్రిబ్యునల్ ను ఆశ్రయించారు. ఏపీ అడ్మినిస్ట్రేటివ్ ట్రిబ్యునల్ జోక్యం చేసుకొని జీవో నెంబర్ 275 ను తొలిసారిగా 1989లో కొట్టి వేసింది. గిరిజన సలహా మండలి (టిఏసీ) అత్యవసరంగా సమావేశమై 5వ షెడ్యూల్లోని 1వ పేరాంశం ప్రకారం ఏజెన్సీ ఉద్యోగాలు " గిరిజనుల రాజ్యాంగం హక్కు"గా బావించిన తదుపరి ఈ జీవో పునరుద్ధ రించబడింది. 1989 తర్వాత భాషా పండిట్ , స్కూల్ అసిస్టెంట్ పోస్టులకు అర్హులైన స్థానిక గిరిజన అభ్యర్థులు లేకపోవడంతో కొందరు అధికారులు గిరిజనేతరుల తోనే భర్తీ చేశారు. 1997లో రంపచోడవరం ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి వేసిన అప్పీల్ మేరకు అర్హులైన గిరిజన అభ్యర్థులు లభ్యమయ్యే వరకు ఎంపికైన వారిని ఆయా ఉద్యోగాలలో (కండిషనర్ అపాయింట్మెంట్ గా) కొనసాగించమని రాష్ట్ర హైకోర్టు ఆదేశించింది. ఏపీ ట్రిబ్యునల్ కూడా 275 సడలించమని పేర్కొంది.

**కేంద్ర ప్రభుత్వం 1998లో ఐపాడ్ నిధులతో....!**

ప్రతి గిరిజన గూడానికి/గిరిజన గుంపుకు గిరిజన విద్యా వికాస కేంద్రాలు (జీవీవీకే) మంజూరు చేసింది. ఏజెన్సీ జీవో ననుసరించి పాఠశాలకు రెండు కిలోమీటర్ల లోపు ఉన్న స్థానిక గిరినివాసుల తోనే భర్తీ చేసి వారికి తగిన శిక్షణ ( డీఎడ్ ) కూడా ప్రభుత్వమే ఇప్పించింది. ఈ జీవీవీకే నియామకాల్లో కొందరు నాన్ ఐఏఎస్ ప్రాజెక్టు అధికారులు అక్రమాలకు పాల్పడ్డ సంఘటనలు లేకపోలేదు. గిరిజనేతరులు ఈ జీవోను సుప్రీంకోర్టులో మళ్ళీ సవాలు చేయగా కోర్టు జీవో నెంబర్ 275ను తేది: 18 .12.1998 లో మరోమారు రద్దు చేసింది. చివరకు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కొన్ని కొన్న విధానపర సవరణలు చేసుకొని చట్టపరమైన అడ్డంకులు రాకుండా టి. ఎ. సి. ని సంప్రదించి ఎస్. ఆర్. శంకరన్, బీ. డీ. శర్మల నేతృత్వంలో ప్రభుత్వం పటిష్టమైన జీవో ఎం.ఎస్. నెం. 3 ను తేదీ: 10 .01 .2000న జారీ చేసింది. 5వ షెడ్యూల్ లోని 342(1 )అధికరణ ప్రకారం 1950, జనవరి 26 నుంచి అటవీ ప్రాంతంలో స్థిర నివాసం ఉన్న గిరిజనులు మాత్రమే జీవో 3 కు అర్హులు అవుతారు. కాబట్టి జీవో 3 అనుసరించి తొలిసారిగా వెయ్యి పోస్టులను ప్రభుత్వం మంజూరు చేసి ఏజెన్సీ వారిని నియమించింది. ఈ జీవో నెంబర్ 3 ను కూడా గిరిజనేతరులు ట్రిబ్యునల్లో సవాల్ చేయగా తేదీ: 19. 09.2000 రోజున జీవో నెం 3 రద్దయింది. అప్పటి ఖమ్మం జిల్లా కలెక్టర్ గిరిదర్, భద్రాచలం ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి ప్రవీణ్ ప్రకాష్ ( ఐఏఎస్ )గార్ల సలహా మేరకు ఆదివాసీ సంక్షేమ పరిషత్ రాష్ట్ర నాయకులు సోంది వీరయ్య హైకోర్టులో పిటిషన్ వేయగా ట్రిబ్యునల్ ఇచ్చిన రిట్ పిటిషన్ నెం. 20239, తేదీ: 25.10.2000 ను హైకోర్టు సస్పెండ్ చేసింది. తిరిగి జీవో నెం.3 తేది : 23 .11 .2001 నుంచి పునరుద్ధరించబడింది. కానీ 2001 తర్వాత జిల్లా సెలక్షన్ కమిటీ (డీఎస్సీ)కి అప్పగించడంతో ఎస్సీఆర్టీ నిబంధనల ప్రకారం ఉపాధ్యాయ శిక్షణలేని గిరిజనులు ఉద్యోగాలు పొందలేకపోయారు. వాటిని ఏజెన్సీలో లేని గిరిజనేతరులతో నియమించారు. ఈ తప్పిదం వల్లే డీఎస్సీ 2002 నుంచి డీఎస్సీ 2006 వరకు జీవోను అధికారులు సక్రమంగా అమలు చేయకపోవడం వల్ల వేలాది ఏజెన్సీ ఉద్యోగాలు బ్యాక్ లాగ్ గా మిగిలి జీవోకు వీడని గ్రహణం పట్టింది. మరో ప్రక్క గిరిజనేతరులు, మైదాన గిరిజనులు ఎమ్మార్వోల చేత అక్రమ సర్టిఫికేట్లు పొంది జీవో 3 కు తూట్లు పొడిచారు.

ఏజెన్సీ లో ఉండే మైదాన గిరిజనులు, గిరిజనేతరులకు అనుగుణంగా జీవో నెం. 3ను సవరించే ప్రయత్నం 2004 – 05 మధ్య జరిగింది. ఏజెన్సీ యేతరులకు కూడా ఉద్యోగం కల్పించడానికి వీలుగా 2005లో నాటి సాంఘీక సంక్షేమ, గిరిజన శాఖా మంత్రి రెడ్యానాయక్ గారి చొరవతో జీవో నెం. 76 జారీ అయ్యింది. గిరిజన ప్రతినిధుల తీవ్ర వ్యతిరేకతతో ఆ జీవో వెంటనే రద్దు అయింది. 5వ షెడ్యూల్ ప్రకారం ఏజెన్సీ ఉపాధ్యాయ పోస్టులన్నీ ఆదిమ గిరిజనులకే చెందాలన్న జీవో నెంబర్ 3 ను సుప్రీంకోర్టు 2006లోనే సమర్థించింది. ఐనా అధికారులు తగిన చొరవ తీసుకోలేదు. గిరిజనేతరులు ఏజెన్సీ వాసులతో కలిసి జీవిస్తూనే ప్రత్యేకించి ఉమ్మడి ఖమ్మం జిల్లాలో జీవో నెంబర్ 3 , గిరిజన రక్షణ కవచం అయినా 1/70 చట్టాన్ని, 5వ షెడ్యూల్ ను సవరించాలని ఆ కాలంలో అనేక సార్లు ధర్నాలు, నిరసనలు చేపట్టారు. ఏజెన్సీలో సహజీవనం సాగిస్తూనే ఆదివాసీల హక్కులను కాలరాయాలనుకోవడం సహేతుక నిర్ణయం కాదు.

**ఉమ్మడి రాష్ట్రంలో దళిత గిరిజనుల పదోన్నతుల్లో...!**

రిజర్వేషన్లు కల్పించే ఉత్తర్వు నెంబర్ 5 (2003 నుండి) అమలవుతున్న దృష్ట్యా జీవో నెంబర్ 3 ప్రకారం ఏజెన్సీలో ఉపాధ్యాయ పదోన్నతులకు మార్గం సుగమం అయింది. ఏజెన్సీ పాఠశాలలో స్కూల్ అసిస్టెంట్, గెజిటెడ్ హెడ్మాస్టర్ పదోన్నతులు కూడా జీవో 3 ప్రకారం ఏజెన్సీ వారికి కేటాయించాలని ఏపీ ట్రిబ్యునల్ 2009 , ఆగస్టు 10న ఇచ్చిన తీర్పు దరిమిలా గిరిజన సంక్షేమ శాఖ సంచాలకులు తేదీ :19. 12. 2009 లో మెమో నెంబర్ : 9206 జారీ చేశారు. దీన్ని కూడా గిరిజనేతర ఉపాధ్యాయులు అదే ట్రిబ్యునల్ లో అనుకూల తీర్పు తెచ్చుకున్నారు. ఏజెన్సీ ఉపాధ్యాయులు రాష్ట్ర హైకోర్టులో సవాల్ చేయగా ఏజెన్సీవారికి జీవో నెంబర్ 3 ప్రకారం పదోన్నతులు సబబేనని 2011 డిసెంబర్ 28న హైకోర్టు సంచలన తీర్పు ఇచ్చింది. తద్వారా పాఠశాల విద్యా సంచాలకులు ఆర్. సి. నెంబర్: 164/డి3 – 2/2012 ద్వారా వివరణాత్మక ఉత్తర్వులు జారీ చేశారు. దీనివల్ల కొన్ని గిరిజన జిల్లాలలో ఉపాధ్యాయులకు పదోన్నతులు కూడా లభించాయి. 18 ఏళ్ల తర్వాత జీవో నెంబర్ 3 పై సుప్రీంకోర్టు ఇచ్చిన అననుకూల తీర్పు వల్ల 29 రకాల ఏజెన్సీ ఉత్తర్వులపై ప్రభావం పడనుంది. రాజ్యాంగ పరంగా దక్కాల్సిన ఏజెన్సీ ఉద్యోగాలపై ఇచ్చిన ఈ వ్యతిరేక తీర్పును పునః సమీక్షించాల్సిన అవసరం ఉంది. కాని ఆంధ్రప్రదేశ్, తెలంగాణ ప్రభుత్వాలు ఏమి చొరవ తీసుకున్న దాఖలాలు కనిపించక ఇరు రాష్ట్రాల గిరిజనులు తీవ్రంగా నష్టపోతూనే ఉన్నారు.